# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 28-01-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో కృత్రిమ మేధ వినియోగానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.**
3. **భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి వెల్లడించారు.**
4. **వెనుకబడిన వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కె రామ్మోహన్ నాయుడు అన్నారు.**
5. **తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం ధరలను 50 శాతం పెంచాలని రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.**

==========================

దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని కరియప్ప పరేడ్ మైదానంలో నిన్న జరిగిన వార్షిక నేషనల్ క్యాడెట్ కోర్ –ఎన్ సి సి ర్యాలీకి ప్రధానమంత్రి హాజరయ్యారు. 'యువ శక్తి, వికసిత్ భారత్' ఇతివృత్తంగా ఈ సంవత్సరం ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, దేశ నిర్మాణం పట్ల ఎన్సిసి యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తోందని చెప్పారు. విపత్తు నిర్వహణ, క్రీడా కార్యకలాపాల్లో ఎన్సిసి క్యాడెట్లు అందిస్తున్న సేవలు గొప్పవని నరేంద్రమోదీ పేర్కొంటూ....

వాయిస్ ( 32 సెకన్లు)

--------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి కుటుంబం నుంచి కృత్రిమ మేధ –ఏఐ నిపుణులు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ ఆర్టీజీఎస్‌పై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఏఐతో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాలనలో ఆ సాంకేతికతను వినియోగించుకోవడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ సేవలను త్వరలో ప్రారంభిస్తామని. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను వాట్సప్ ద్వారా పొందే

సదుపాయం అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

---------------------------

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికపై నిన్న ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

(వాయిస్ 30 సెకన్లు)

---------------------------

భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నిన్న 'జైబాపు.. జైభీమ్.. జైసంవిధాన్' పేరుతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి ముఖ్యమంత్రితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు.

---------------------------

వెనుకబడిన వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కె రామ్మోహన్ నాయుడు అన్నారు. గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర బిసి మంత్రుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. దామాషా ప్రకారం బిసిల ఆర్థిక అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని కేంద్రమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ... 30 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని నిర్ణయించిన్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. అమరావతిలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన నిన్న మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భూ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. పేదలకు చెందిన భూముల వివరాలు మార్చే ప్రయత్నం చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

---------------------------

సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలోని పిసిపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి నిన్న ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, కనిగిరి ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో రిలయన్స్ సంస్థ రానుందని చెప్పారు.

దీనివల్ల స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలియజేస్తూ..

..వాయిస్.. 29 సెకన్లు

---------------------------

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం ధరలను 50 శాతం పెంచాలని రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ధరలను పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి వీలవుతుందని పేర్కొంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఆహార నాణ్యత, భద్రత, మౌలిక వసతులు, పారిశుద్ధ్యానికి సంబంధించిన లోటుపాట్లను పరిశీలించిన తెలంగాణ విద్యా కమిషన్ నిన్న ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఈ మేరకు కమిషన్ హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారికి నివేదికను అందజేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ....

వాయిస్ ... 27 సెకన్లు

---------------------------

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదును జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా నగదును విడుదల చేస్తున్నట్లు చెప్పారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 41 వేల 911 మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9 లక్షల 48 వేల 333 ఎకరాలకు గాను 530 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు.

---------------------------

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,.లాల్, బాల్, పాల్ త్రయంలో ఒకరుగా పేరు తెచ్చుకున్న లాలా లజపతి రాయ్ జయంతి ఈరోజు. ఈ సందర్భంగా దేశానికి ఆ మహనీయులు చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు.

=====================